# మంటలు

ఖండవిల్లి సాంబశివరావు

ఊరికి మూడు కిలోమీటర్ల దూరాన గల 'రాణీ'మహల్లో ఉన్నది నాగేశ్వర్రావు ఆఫీసు. ఆ మహల్ చాలా పెద్దదే - కాని కొన్ని గదుల పై కప్పులు కూలిపోతున్నాయి. కొన్నిటికి పళ్ళూడిపోతున్నట్లు ఇటికలు ఊడిపోతున్నాయి - అందులో ఆ ఆఫీసు ఎందుకు పెట్టారో ఎవరికీ తెలియదు.

నాగేశ్వర్రావు ఆ భూత్‌బంగళాలో చిరాగ్గా తిరుగుతున్నాడు - అయిదు అయ్యేసరికి బీర్వాల్లోకి కాగితాలు, ఫైళ్ళు తోసేసి టేబిళ్ళు క్లీను చేసేసి, స్టాఫ్ ఒక్కొక్కరు మెల్లగా ఇళ్ళకు జారుకుంటున్నారు. వాళ్ళను చూస్తూ, నిట్టూరుస్తూ, బీడీ ముట్టించేడు నాగేశ్వర్రావు.

చుట్టూ చూశాడు... ఆఫీసు స్వీపరు తనకంటే నయం... ఉదయం వచ్చి చకచకా తుడిచేసి విసురుగా వెళ్ళిపోతుంది... ఎవరేం పని చెప్పినా చెయ్యదు... తను పదిన్నరకు వచ్చేడు. అయిదు దాటిపోయినా కదలలేకపోతున్నాడు. గుమాస్తాలు చాలామంది ఎప్పుడో వెళ్ళిపోయారు. ఇంటి పనులు చేసుకుందుకు సమయం దొరక్క సతమత మవుతున్నాడు.

బోనులో ఉన్న పులిలా తిరుగుతున్నాడు. ఆఫీసు గడియారం ఆరు కొట్టింది.

శీతకాలం కావడంచేత పెందరాళే చీకటి పడింది. చలిగాలి ప్రారంభమైంది.

తన ఇల్లు ఎంతో దూరాన ఉంది... ఈ చలిగాల్లో ఆ డొక్కు సైకిలుమీద ఇంటికి వెళ్ళడం అంటే ప్రాణాంతకంగా ఉంది. మఫ్లరు కొనాలని అనుకోవడం తప్ప కొనలేకపోతున్నాడు... ఎప్పటికప్పుడు ఏదో అనుకోని ఖర్చు - పై కస్రీలులేని ఉద్యోగం... దొరగారికి జీపుంది - మానేజరుగారికి హోండా మోటరు బైకుంది - బిల్లుల గుమాస్తాలకు లూనాలు, టీ. వీ. ఎస్.లు ఉన్నాయి... అందరికన్నా అతి దురదృష్టవంతుడు తను...

"ఓయ్ నాగేశ్వర్రావ్..." మానేజరు అరిచేడు-

"చిత్తం సార్..."

"ఉన్నావా?"

"ఉండక చస్తానా సార్..."

"ఉన్నావో, ఉడాయించావో అన్న అనుమానం..." మూలిగేడు.

"తమరు అలా అనుమానిస్తూ ఉండకండి... అనుమానం పెనుభూతం సార్..." బాధగా అన్నాడు నాగేశ్వర్రావు.

"చీకటి బాగా పడిందే?"

"ఆరు దాటిందికదండీ..."

"ఓయ్ నాగేశ్వర్రావ్... ఎల్. ఏ. క్యూ. ఒకటి వచ్చి పడింది నెత్తిమీదికి..."

"క్యూ లేని దెక్కడ సార్... బియ్యానికి క్యూ... కిరసనాయిలుకి క్యూ... గాస్‌కి క్యూ... సినీమా టిక్కట్లకి క్యూ... కరెంటు బిల్లులకు క్యూ... చచ్చిపోతున్నాం సర్..."

"చూడూ..."

"సార్..."

"శ్మశానాలను ఎవ్వరు చేయరాదని 1922లో బ్రిటిషువాడు ఓ జీ. వో. జారీ చేశాట్ట..."

"శ్మశానాల్లో మన వాళ్ళు గృహ నిర్మాణాలు చకచకా చేసిపారేస్తున్నారు సార్... ఇప్పుడు..."

"ఆ జీ. వో. మీద అసెంబ్లీలో గౌరవ సభ్యుడు ఒక చిన్న ప్రశ్న వేశాట్ట..."

"చిన్న దయినా, పెద్దదయినా ప్రశ్న ప్రాణాంతకమే సారూ..."

"మనకు సంబంధం లేకపోయినా మన శాఖకి కూడా ఆ యక్ష ప్రశ్న పంపించేరు... ఆ సంబంధిత ఫైలుని వెతికి పిలక పట్టుకుని లాక్కురావాలోయ్..."

నాగేశ్వర్రావు గుండెలు గుభేలు మన్నాయి.

"సంబంధిత ఫైలు 1922 సంవత్సరంది - అంటే దానికి మా నాన్న వయస్సు ఉందన్న మాట. ఈ రాత్రి దాన్ని పట్టుకోవడం చాలా కష్టం సార్... రేపు వెతికి ఇస్తాను..."

"రేపటివరకు టైము ఎక్కడ చచ్చిందోయ్ దేవుడా?... ఇదేవి టనుకున్నావ్? ! ఎల్. ఎ. క్యూ ! పక్కలో బల్లెం... డొక్కలో ఎపెండిసైటిస్సు... ఇరవై నాలుగు గంటలే వ్యవధి... ఆలస్యం చేస్తే చస్తాం... రనప్... రనప్" అంటూ కమ్చీ ఝుళిపిస్తున్నాడు మానేజరు.

నాగేశ్వర్రావు బావురు మన్నాడు నిశ్శబ్దంగా... ఫైలు తేకపోతే ప్రాణాలు చప్పరించేస్తాడు మానేజరు. రికార్డు రేకుల మీదికి ఎక్కి వెతకాలంటే ఒంట్లో శక్తి లేదు. గ్రహశక్తి గృహశక్తి శరీరశక్తి ఒక్కలాగే ఏడిపిస్తున్నాయి -

"పరమేశ్వరా... పాపభంజనా... పాహిమాం... పాహిమాం..." అంటూ గోలపెడుతూ రికార్డు గదిలోకి దూరేడు.

అది రామదాసు కోసం తానీషా కట్టించిన బందిఖానాలా ఉన్నది. వేలకొద్దీ ఫైళ్ళు... టన్నుల కొద్దీ మట్టి, బూజు... ఆ నిచ్చెనలు స్వర్గ సోపానాల్లా ఉన్నాయి-

శత్రువులకి కూడా రికార్డు గుమాస్తా గిరి వద్దన్నాడు ! ప్రతి వాడికీ లోకువ ఎవరంటే రికార్డు గుమాస్తాయేట !

ఐశ్వర్యం, 'అమ్మ్యామ్యా' సీటు ఇవ్వకపోయినా తనకు ఏనుగు కళేబరాన్ని మాత్రం ప్రసాదించేట్ట భగవంతుడు-

ఆకాశాన్ని చుంబిస్తూన్న రికార్డు రేక్‌ల మీదకు ఇనప నిచ్చెనల మీంచి ఎగబ్రాక ప్రారంభించేడు...

కొంతమేర వెళ్ళేసరికి దుర్వాసన ప్రారంభించింది. ఎలిక చావలేదు కదా ! ఏమో?... కంపు ముక్కులోని రోమాల్ని మాడ్చేస్తున్నది. వాంతి వచ్చేట్టుంది... చేసుకున్న కర్మ... తప్పుతుందా... ఆ ఫైళ్ళు సుప్తాస్థికలోలాగా ఉన్నాయి... వెధవ ఫైలు ఎక్కడ తగలడిందో ! అయినా ఇన్ని ఫైళ్ళా ! ఏదయినా ఏజిటేషను రాకూడదా?... ఈ డొక్కు బిల్డింగుతో సహా ఈ ఫైళ్ళని పరశురామప్రీతి చేసేయకూడదా? ఈ కోరిక సఫలమవడానికి అవకాశం ఉంది... మెట్లు ఎక్కుతున్నాడు ఆయాసంతో... వెంకటేశుడు దయతలచేడు... కరెంటు పుటుక్కుని తెగిపోయింది రికార్డు గదిలో... అహా... ఆఫీసులోనూ, ఊళ్ళోనూ కూడా పోయింది

నాగేశ్వర్రావుకు ఆనందబాష్పాలు జలజలా రాలాయి.

"ఉసురు ఉత్తినే పోదు గురూజీ" అన్నాడు మానేజరు వినకుండా.

కరెంటు అంతటా పోయింది. ఆఫీసంతా అంధకారబంధురంగా ఉన్నది.

"మానేజరుగారూ... కరెంటు పోయింది సార్ !"

"పోయినందుకు సంతపిస్తున్నావ్ అంతేనా?"

"లేదు సార్... చాలా దుఃఖిస్తున్నానండి."

"గొప్పవాడివే..."

"అలా పొగడకండి సార్... ఆయు క్షీణం..."

"చూడూ... కరెంటు వచ్చేవరకు ఉండి ఫైలు వెతికి ఇచ్చి అప్పుడే నువ్వు ఆఫీసు నుంచి కదలాలి... అండర్‌స్టాండ్" అని వార్నింగు ఇచ్చాడు మండిపోతూ...

"అన్నీ అండర్‌స్టేండులే..." అని లోపల లోపల గొణుక్కుంటూ బయటికి వచ్చేశాడు నాగేశ్వర్రావు.

బీడీ ముట్టించి రెండు, మూడు పీల్పులు పీల్చేడు.

ఆ చీకట్లో, ఆ ఉక్కలో, మానేజరు రివాల్వింగు ఛెయిర్‌లో గిరగిరా తిరుగుతున్నాడు. కరెంటు వాళ్ళని బూతులు తిట్టేడు-

ఎక్కడో తీతువుపిట్ట అరిచింది. ఇ దో అవశకునం...

మూలరూంలో బావురుపిల్లుల్లి దంపతులు ప్రణయకలహంలో కస్సూ బుస్సూ మంటున్నాయి - ఇదీ అపశకునమే-

ఓ గబ్బిలం గదిలో పరుగెడుతూ మానేజరు నెత్తిమీద పడింది. అతను భయభ్రాంతుడై పెద్ద గావుకేక పెట్టాడు- "నాగేశ్వర్రావ్" అంటూ...

## వెనుక విద్య

మన ధనంజయ్ కులకర్ణి ఎన్నో సాహసాలు చేసి గినీస్ బుక్‌లో ఎక్కాడు. ఈయన చేసిన సాహసాల్లో వెనక్కి పరుగెత్తు కుంటూ తిరుమల కొండ నెక్కడం ఒకటి. ఇటువంటి సాహసాన్ని ఇరవై ఒక్క ఏళ్ళు నిర్విఘ్నంగా చేసిన ఘనత అలీసరి అనే ఈజిప్టు దేశీయునికి దక్కుతుంది. ఈయన తన గాడిద మీద వెనుకకు తిరిగి కూర్చుని సవారీ చేసేవాడట. ఇదేమిటయ్యా అంటే "ఫొటోగ్రాఫర్లకి నా ముఖం చూపడం ఇష్టం లేదు" అనే వాడట.

- కె.ఆర్.కె. మోహన్

"సార్... ఇక్కడే ఉన్నాను."

"ఉన్నావా? ఏవిటోయ్ ఈ వెధవ చీకటి... ఈ గబ్బిలాలున్నూ... అన్నీ అపశకునాలేనోయ్..."

"గబ్బిలాలకు, మనకూ ఆఫీసు పట్టుకువేళ్ళాడమని దేవుడు రాసి పడేశాడండి..."

"మనం శ్రమజీవులమోయ్... శ్రమ పడటం అంటే మినప సున్నుండలు మింగడం అనుకుంటున్నావా? కష్టే ఫలే అన్నారు పెద్దలు..."

"నావంటి వాడికి ఆ సూక్తి వర్తించదయ్యా... బిల్లుల గుమాస్తాలకి సార్ అది వర్తిస్తుంది..."

"జవాను పోతురాజు ఏడీ? ఈ వెధవని పాతేయాలి."

"దొరగారు సినిమా టిక్కట్లు తెమ్మాన్నారని వెళ్ళిపోయాడు కదండి మీతో చెప్పే..."

"వీడు నక్క... వీడి తోక తెగ్గోట్టేస్తేనే కాని నాటకాలు మానడు... గొప్ప టక్కరి

"తెగ్గోట్టేయండి సార్ తొందరగా..."

"చూడు నాగేశ్వర్రావు... ఈ పది పట్టుకెళ్ళి రెండు సిగరెట్టు పెట్టెలు తెస్తావా ఏం అనుకోక..."

"తెస్తా న్సార్... తెస్తా... ఏమీ అనుకోను...

"నేను చాలా అదృష్టవంతుణ్ణండి... గోల్డుఫ్లేకేనా తెమ్మంటారు?"

"గోల్డుఫ్లేకు చప్పగా ఉంటుంది... చార్‌మినార్ పట్రా... దాని ఘాటు మరోదానికి రాదు..."

"వక్కపొడి పేకెట్లు?"

"అవీ చాలా అవసరం."

"ఎన్ని తెమ్మంటారు?"

"ఎన్నేవిటోయి ! ఓ అరడజను లాక్కురా."

"టీ కాని, కాఫీ కానీ?"

"బ్రూ ఒకటి పట్రా."

"చాలా? ఇంకేవయినా?"

"చాల్పాలు..."

"మసాలా దోసె ఒకటి లాక్కొచ్చేదా?"

"వెళ్ళవయ్యా... వెళ్ళు... మరేం తీసుకురావద్దు..."


నాగేశ్వర్రావు ఆ చీకట్లో ఈదుకొని వెళ్ళాడు. మానేజరు మహమంచివాడే... సాయం చేస్తాడు మూడులో ఉంటే... మూడులో లేకపోతే అపకారం చేసేస్తాడు. ఒక్కొక్కసారి దేవుడు వరమిచ్చినా, వరమివ్వని పూజారి లాంటివాడు... కొరకబడని కొయ్య...

కష్టే ఫలే అన్నాడు మేనేజరు. కష్టపడుతున్నాడు నాగేశ్వర్రావు. తొందరగా అన్నీ తెచ్చి మానేజరు టేబిల్‌మీద నైవేద్యం పెట్టాడు.

మానేజరు రిమార్కులు పాసు చేస్తున్నాడు ఆరగిస్తూ.

"వెధవ కాఫీ... అంబలిలా ఉందేం. ఛీ ఛీ ! ఇది వక్కపొడేనా? దీని నిండా తల వెంట్రుకలు కూడాను... చిత్రిక పొట్టు పొట్లాలు తెచ్చావేం..."

"అయ్యా... నా ఖర్మండి... ఎందుకు తెచ్చానంటే ఏమి చెప్పను... ఆ వెధవ నాయరు ఇచ్చినవి తెచ్చాను... మీరు పెడుతూన్న వేడి పెనరట్లలా ఉన్న చీవాట్లు చలిలో, చీకట్లో



చచ్చినట్లు తింటున్నా సార్... మన ఆంధ్రదేశానికి మహోపకారం చెయ్యటానికి ఆ కేరళ దేశం నుంచి నాయర్లు వచ్చేరండి... ప్రతి బడ్డీకొట్టూ వాడిదే... కాఫీ, టీ, బ్రెడ్లు, గుడ్లు, బుడ్లు, పౌడర్లు, లిప్‌స్టిక్కులు, నిరోధ్‌లు, దినపత్రికలు, వారపత్రికలు - ఒకటేమిటి ఏ టూ జెడ్ వరకు వస్తువులు వాడి బడ్డీలో దొరుకుతాయి - ఆ బడ్డీకొట్టు కల్పవృక్షం... కామధేనువు. వాడు తప్ప మనకు దిక్కులేదు... వాడు ఏది ఇస్తే అదే పట్టుకవచ్చాను సార్...''

"ఉపన్యాసాలు కూడా దంచగలవే... చనువిస్తే నెత్తి కెక్కేస్తావు..." బుస్సుమన్నాడు మానేజరు-

'అంతలోనే గాయపరచాలా' అనుకున్నాడు లోలోన నాగేశ్వర్రావు.

"అగ్గిపె ట్టుందా?" మానేజరు ప్రశ్న.

"ఉంది సార్ - ఉన్నది... ఇదిగో" అని అందిచ్చేడు.

"ఏమిటోయ్ కరెంటు ఇంకా రాలేదు?"

"అయ్యా ! ఈ కరెంటు వాళ్ళు యమకింకరుల్లా ప్రాణాలు లాగేస్తున్నారు."

"ప్యూజుకాల్ ఆఫీసుకి వెళ్ళి మొర్రెట్టు... వెలుతురు లేదు... గాలి లేదు... ఉక్కతో చస్తున్నా..."

"రాత్రిపూట వాళ్ళు చస్తే రారండి... చీకట్లో పోలెక్కరండి."

"ఇక్కణ్నుంచే నువ్వే అన్ని సమాధానాలు ఇచ్చేస్తున్నావు... అసెంబ్లీ అర్జంటు ప్రశ్నకు ఎవ్వుడు సమాధానం ఇవ్వడం... కొంచెం బ్రతిమాలవయ్యా వాళ్ళని... నువ్వెందుకు

## విచిత్ర ప్రపంచం

ఆఫ్రికా దేశంలో 'జులూ జాతిలో పెండ్లి అయిన ఆడ పిల్ల ఆరు నెలలు వరకూ తన కొప్పులో తేనెను నింపుకుని కారకుండా చూసుకోవాలి. కొప్పు ముడి విప్పి తేనెను తీసిన తరువాత ఆమె 'హనీమూన్' అయిపోయినట్లే లెక్క. చాగాపురం నాగేశ్వరరావు.

పనికివస్తావు?"

"ఎందుకూ పనికిరాననే తమరు రికార్డు గుమాస్తాగా తేయించేశారు. నా ఉత్సాహాన్నంతా తమరు ఉతికిపారేశారు సార్... చిన్న రిక్వెస్టు..."

"ఏమిటది?"

"నా నరెండరు లీవు డబ్బు ఇప్పించాలి..."

"ఇవ్వొద్దని ఆర్డర్లు ఉన్నాయిగా !"

"నా పండగ అడ్వాన్సు అయినా ఇప్పించండి..."

"అది కూడా ఇవ్వద్దని ఆర్డర్లు ఉన్నాయిగా !"

"పౌనీ ప్రావిడెంటు ఫండు లోను అయినా ఇప్పించండి సార్ చచ్చిపోతున్నా డబ్బు లేక."

"దానిమీదా బేన్ ఉంది కదయ్యా ! ఏమిటో నీ వన్నీ హిరణ్యాక్ష వరాలే... డబ్బు ధ్యాన తప్ప రెండో ధ్యాన లేదు..."

"అయ్యా... తమ వంటి లక్ష్మీపుత్రులు ఏమయినా అంటారు. డబ్బు లేక అప్పులతో చస్తున్నాను. పిలలకఆయలకి బట్టలు లేవు. నాకు లేవు... నా భార్యకి లేవు. నా బుష్‌కోటు నిండా నక్షత్రాలే చూడండి సార్... అనారోగ్యంతో బాధపడుతున్న నా భార్యకు డాక్టరు ఫీజులకి, మందులకి మంచినీళ్ళలా డబ్బు ఖర్చయిపోతోంది... డబ్బో డబ్బో అని నేను గోలపెట్టకపోతే మీరూ, మీ ఆఫీసులోని బిల్లుల గుమాస్తాలు గోలపెడతారు సార్?"

"అందని వళ్ళకు ఆశించకయ్యా..."

"చిత్తం... అలాగే చేస్తానండి..." అని ఊరుకున్నాడు.

కుక్కలు మొరగటం ప్రారంభించాయి...

చలి కొరికేస్తోంది... లైట్లు రాలేదు... చీకటి తగ్గలేదు.

తాగుతున్న బీడీ రివ్వున పారేశాడు నాగేశ్వర్రావు-

"సార్ ! రేపు మనవరాలి పుట్టినరోజు పండగ..." చీకట్లో వింటున్నాడు మానేజరు.

"ఆరు కేజీల శనగలు తెమ్మనమందండి మా ఆవిడ పేరంటానికి..."

"అన్ని శెనగ లెందుకోయ్? కరువు రోజులు ! నగం తగ్గించిపారేయ్..."

"ఒక్క గింజ తగ్గిస్తే చాలు మా ఆవిడ ప్రాణాలు తీసేస్తుంది. తొమ్మిది అవవస్తోంది... కొట్లు కట్టేస్తారండి. వెంటనే వెళ్ళి శనగలు, అరటిపళ్ళు, తమలపాకులు, వక్కపొడి పాకెట్లు కొనుక్కోవాలండి... పెర్మిషను ఇప్పించండి... వెళతా..."

"కొట్లు తొమ్మిది దాటినా ఉంటవి..."

"ఉండవండి..."

"ఉంటవి..."

"ఎలా ఉంటాయి సార్ కరెంటు లేదు కదా... కట్టేస్తారు సార్..."

"కట్టేస్తే ను వ్వెళ్ళి ఏం చేస్తావు... కూర్చో..."

"ఒకటి రెండు కొట్లు పెట్రోమాక్సు లైట్లలో నడుపుతారు సార్..."

"కరెక్టు... మన ఆఫీసు పెట్రోమాక్సు లైటు ఉంది కదూ?"

"ఉన్నదండి."

"ఆ లైటు వెలిగించు..."


"అందులో కిరసనాయలు లేదండి..."

"ఈ అయి దట్టుకెళ్ళి పోయించు తొందరగా... అసెంబ్లీ క్వశ్చను ఆన్సరు చేయందే నేను కదలను. నిన్ను కదలనీయను..."

"మేంటిలు లేదండి... వంపు పాడయిపోయిందండి... దాన్ని లోగడ చూపిస్తే పెంటకుప్ప మీద విసిరి పారేయమన్నారండి రిపేరు చేసే సాయబు..."

"కాలికేస్తే మెడకు - మెడకు వేస్తే కాలికీ ముళ్ళు వేస్తావు. పని చేయవు... అసెంబ్లీ ప్రశ్న అంటే ఏమనుకుంటున్నావ్? నీకు బాధ్యత లేదు... భయం లేదు... కష్టపడ్డం చాతకాదు. ఆశ లావు. పీక సన్నం... ప్రామోషను కావాలి... మం...చి సీటు కావాలి... లూనా కావాలి... తెలివితేటలు శూన్యం... ఘటోత్కచుడిలా ఉన్నావు ! ఏం లాభం... 'అర్జంటు బాబూ పెట్రొమేక్సు లైటు తెచ్చి పెట్టమంటే' లేదు పొమ్మంటున్నావు... ఛీ... ఛీ... ఇలాంటి స్టాఫ్‌ని పెట్టుకొని ఎలా చచ్చేది..." అంటూ మరో కొత్త సిగరెట్ ముట్టించేశాడు.

"సార్... కోపంలో ఏవేవో అనేసార్... పెట్రోమేక్సు లైటు వెలిగించడం పని నాది కాదు సార్... జవాన్‌ది ఆ పని... మీకు సిగరెట్లు, కాఫీ, వక్కపొడి తేవటం పని కూడా నాది కాదు... జవానుదే... రాత్రి తొమ్మిదయినా మీ దగ్గర కుక్కలా పడి ఉన్నానంటే ఆ అసెంబ్లీ ప్రశ్న నుంచే. ఆఫీసులో నమస్త


SUGUNA సుగుణ
వ్యవసాయమునకు, పరిశ్రమలకు
ఉపయోగదాయకము


తయారుచేయువారు:
శబరి ఇండస్ట్రీస్
707, అవినాశి రోడ్డు,
కోయంబత్తూరు-641 018
ఫోను: 25517 & 25518
వివరములకు సంప్రదించండి :
శ్రీ రామకృష్ణ కార్పొరేషన్
6, ఎల్లుబాలు చెట్టి వీధి, మద్రాసు-600 001, ఫోను : 21110 - 30401
బ్రాంచి : దొరస్వామి అయ్యంగార్ రోడ్, చిత్తూరు. (A.P.)
ఫోన్ : 2985 & 2661
బ్రాంచి : S.M. మోడి, కమర్షియల్ కాంప్లెక్స్, కర్బాలా మైదాన్,
M.G. రోడ్, సికింద్రాబాద్-500 003 (A.P.) ఫోన్ : 825291

ప్రాణికోటి వెళ్ళిపోయింది. రోజూ అందరూ అయిదు, ఆరు మధ్య ఆఫీసు వదలి వెళ్ళిపోతున్నారు. నేను మాత్రం మీతోపాటే వెళుతున్నాను. ప్రమోషను అందరూ కోరుతారు... నేనూ కోరుతాను. ఇందులో తప్పేమిటి సార్... నాకు బుర్ర ఉందో లేదో తెలుసుకునే యంత్రం మీ దగ్గర ఏదయినా ఉన్నదా సార్? మంచి సీటు అందరూ కోరుతున్నాను - నేనూ కోరుకుంటున్నాను. అది తప్పా సార్... నేను మంచి సీటు కోరకూడదు... మంచి గాలి పీల్చకూడదు అన్న నిషేధాలు ఏవయినా ఉన్నాయా... నేను తెలివితక్కువ వాణ్ణి అని తమరు తప్పు టంచనా వేసుకొన్నారు. అందుకు నేను చింతిస్తున్నా.

"పాడయిపోయిన పెట్రోమాక్సు లైటుని ఇవ్వటికప్పుడు బాగుచేయించటం నాతరం కాత్లు సార్... అసెంబ్లీ క్వశ్చన్ కాదు, పార్లమెంటు క్వశ్చన్ ఉన్నా ఈ చీకట్లో ఏం చేయలేం... తలుపు వేస్తాను లెండి సార్..."

"చాలించవోయ్ నీ ఉపన్యాసం... తలుపులు వేసేస్తావా?"

"మరేం చెయ్యమంటారు సార్? నాకు బజార్లో అర్జంటు పనుందాయె... మీరేమో వదలరాయె... ఇది చాలా అన్యాయం సార్..."

"అంత అన్యాయమే... ఆ ఫైలు లిచ్చి మరీ వెళ్ళు... నా సంగతి నీకు తెలియదేమో..." మండిపోయాడు.

"తెలుసండి..."

"నేను తలుచుకున్నానంటే నిన్ను ఏమయినా చేసేస్తా... ఛార్జిషీటు చేసి ఇంక్రిమెంట్లు స్టావు

శైలకుమార్
సీరియల్
వరుడు కావలెను
త్వరలో ప్రారంభం

చేసేస్తా... వచ్చే ప్రమోషను రాకుండా నాశనం చేసేస్తా... శంకరగిరిమన్యాలు పట్టించేస్తా... నిన్నెవడూ రక్షించలేడు... టేక్ కేర్" అని ఒంటికాలిమీద లేచాడు మానేజరు.

"తమరు ఏమేమి చెయ్యగలరో అన్నీ చెప్పేరు. సావధానంగా విన్నాను... నేను ఏమేమి చెయ్యగలనో తవరు ఎప్పుడూ వినలేదు. చూడలేదు... దేఖోజీ..." అని టేబిలు మీద మెరుస్తూన్న, రూళ్ళకర్ర చటుక్కున అందుకొన్నాడు నాగేశ్వర్రావు.

కుర్చీలోంచి లేవనీయకుండా కూర్చోబెట్టి బాదసాగాడు.

"అమ్మోయ్, నాయనోయ్ చంపేస్తున్నాడు. బాబోయ్, దేవుడోయ్ పొడిచేస్తున్నాడు. అవరోయ్ బాబూ కళ్ళద్దాలు పగిలిపోయాయి. కొట్టకురోయ్ దేవుడా తల పగిలినట్లుంది. పారేయరా నాయనా రూళ్ళకర్ర వచ్చుడయిపోయాను."

"చిత్తం సార్... పారేస్తున్నా రూళ్ళకర్ర..."

"దండంరా దేవుడా దండం..."

"కొట్టనని ఎవరితోనూ చెప్పవు కదా?"

"చెప్పన్రా నాయనా చెప్పను... నా పిల్లలమీద సాక్షి."

"దొరగారితోను కాని, పోలీసోళ్ళతో కాని ఫిర్యాదు చేయవు కదా..."

"చెయ్యను, చెయ్యను..."

"ఛార్జెస్ ఫ్రేం చేస్తావా? ఇంక్రిమెంట్లు ఆపేస్తావా? శంకరగిరిమన్యాలు పట్టిస్తావా?"

"ఆ ఏడు కొండలవాడి సాక్షిగా, నా పిల్లల సాక్షిగా అవేవీ చేయను..."

"ఇప్పటివరకు నువ్వు ఆడింది ఆట, పాడింది పాట మానేజర్ సాబ్..."

"ఇటుపైని నువ్వు ఆడిందే ఆట - నువ్వు పాడిందే పాట... చెయ్యి గూడు వదిలింది... మెడ త్రిప్పశక్యం కాలేదు... తలుపులు వేసేయి. పోదాం. నీకు మంచి సీటు తప్పక ఇప్పిస్తా..."

"ఆ అసెంబ్లీ ప్రశ్న మాటో?"

"దాని దుంపతెగ దాని సంగతి ఎవడిక్కావాలిరా బాబు... నేను మళ్ళా ఇంత త్వరలో ఆఫీసుకు రాగలనటోయ్... వెర్రివాడా? ఒళ్ళంతా కుళ్ళబొడిచేసేవు..."

"చిన్నవాణ్ణి... తప్పు చేస్తే క్షమించాలి సార్."

తప్పు చెయ్యనే చేయడు." ★



శ్రీ గణపతి సహాయం
దివ్యశక్తి కలిగియున్న
శ్రీ లలితా ఆంజనేయ
ఉపాసకులు



సృష్టికర్త, రక్షణకర్త, లయకారిణి అయిన శ్రీ లలిత పరమేశ్వరి దివ్యానుగ్రహంతో ప్రజల యొక్క వేర్వేరు సమస్యలు పరిష్కరించబడును. ఇతర వివరాలకు ఆంజనేయ ఉపాసకులైన కంచి శ్రీ రామస్వామి స్వామిగళ్‌ను సంప్రదించండి. వీరు ఉత్తర భారతదేశంలోని పుణ్యస్థలాలలో కఠోర నిష్ఠ ద్వారా ఆంజనేయస్వామి యొక్క దివ్య శక్తులను పొందినారు.

కుల, మతాలతో నిమిత్తం లేకుండా తమ భవిష్యత్తును తెలుసుకొనగోరేవారు తన అభీష్టము, కోరికల మేరకు జీవితంలో విజయం సాధించదలిచేవారు, నాగ, నవగ్రహాలు మొదలైన వేర్వేరు దోషాల కారణంగా వివాహ నిశ్చయంలో జరిగే అవరోధాలు, కుటుంబంలో భార్యాభర్తల మధ్య అభిప్రాయ భేదాలు కోర్టులలో నిలువుదలలో ఉన్న కేసులు, సుదీర్ఘ వ్యాధులు మొదలైనవి శ్రీ లలిత పరమేశ్వరి కృపతో సులభంగా పరిష్కరించబడును. పోయిన వస్తువులు కూడా దొరుకును.

భారతదేశంలో ఇంగ్లీషులో ఉత్తర ప్రత్యుత్తరాలకు రూ.2/-ల పోస్టలు ఆర్డరు మరియు ఇతర దేశాలవారు 1 పౌండ్ బి.పి.ఓ.ను

కంచి శ్రీ రామస్వామి స్వామిగళ్
శ్రీ లలితా అనంత ప్రసన్న నిలయం
నెంబరు, 40 - ఎ, వినయతీర్థ వినాయగర్ కోయిల్,
న్యూ ధారాపురం రోడ్, పళని - 624 601, తమిళనాడుకు పంపవలెను

గమనిక : 1. ప్రతి పౌర్ణమి రోజున ప్రత్యేక పూజ నిర్వహించబడును. పాల్గొనేవారు తమ అభీష్టం మేరకు కానుకలను పంపవచ్చును.
2. శ్రీ వినాయగర్ గణపతి హోమంకు కానుకలు పంపేవారికి ప్రసాదము పంపబడును.
3. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో ఉండవలెను.